విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, ఆగస్టు 2023

వర్షాలు లేక నష్టపోతున్న రైతన్నలు

ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయని, రైతులను ఆదుకోవాలని సీపీఐ డిమాండ్..

విశాలాంధ్ర-యాడికి: అనంతపురం జిల్లాలోని 31 కరువు మండలాలుగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2023 ఖరీఫ్ యందు దాదాపు 10 లక్షల ఎకరాలలో పత్తి ,వేరుశనగ ,ఆముదము, కొర్ర ,సజ్జ ,జొన్న తదితర పంటలు రైతులు కవులు రైతులు సాగు చేయడం జరిగింది కానీ అనావృష్టి వలన వేసిన పంటలన్నీ సకాలంలో వర్షాలు రాక ఎండి పోతున్నాయి అన్నారు. అందువలన కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు అనుకూలాలు ఉన్న చోటా ఉమ్మడి స్ప్రింకర్లు ద్వారా బోరు బావులు ఉన్న రైతులతో మాట్లాడి ఎండిపోతున్న పంటలకు తడులు అందించాలని లేని చోట ట్యాంకర్ల నీటి ద్వారా ఉచితంగా రక్షకతడులు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఎండిపోతున్న పంట పొలాల రైతులకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎకరాకు 25 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని, రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, రైతులకు వర్తింపజేసే పథకాలన్నీ కౌలు రైతులకు వర్తింపచేయాలని ఏపీ రైతు సంఘం, జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ బాలమ్మకు అందజేశారు. రైతు సంఘం నాయకుడు ఆదినారాయణ యాదవ్, చేనేత కార్మిక సంఘం నాయకులు బందారు రాఘవ సిపిఐ సీనియర్ నాయకులు బాలన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు సుంకిరెడ్డి, సిపిఐ నాయకులు రాజశేఖర్ ,హరి నారాయణ, గౌరీ శంకర్ భయపరెడ్డి, బాలా నాయుడు, శ్రీనివాస రావు, రామాంజనేయులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాయదుర్గం: నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాలు లేక రైతులు నష్టపోతున్నారని, ఖరీఫ్లో పంటలు పూర్తిగా ఎండిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పల్లేపల్లి, మెచ్చిరి, గొల్లల దొడ్డి, మల్లాపురం, వీరాపురం తదితర గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక రైతు కన్నీరు పెడుతున్నారన్నారు. వేరుశనగ, వరి, మొక్కజొన్న, టమోటో ఇలా అన్ని రకాల ఖరీఫ్ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. దాని వల్ల ఇప్పటికే ఎకరాకి రూ.20,000 వేలు పై వరకు రైతులు వేరుశనగ పంటకు పెట్టి నష్టపోయారని, రైతులు బాధపడుతున్నారన్నారు. తక్షణమే ఎకరాకి 25 వేల రూపాయలు నష్టపరిహారము చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు తిప్పేస్వామి, రైతులు ఎర్రి స్వామి, తిమ్మప్ప, వెంకటేశులు, అంజనప్ప, నరసింహులు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూలో హిందుస్థాన్ స్కాట్స్ సంస్థ శిక్షణ తరగతులను నిలిపివేయాలి

విశాలాంధ్ర - జేఎన్టీయూ: ఉపాధి లేని నిరుద్యోగులను ఆసరాగా తీసుకుని హిందుస్థాన్ స్కాట్స్ అనే సంస్థ జేఎన్టీయూ కేంద్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తామని శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విశ్వవిద్యా లయ పరిపాలన భవనం కార్యాలయ ప్రాంగణంలో నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం రిజిస్టర్ శశిధర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఎస్ రమణయ్య, ఈ కుళాయి స్వామి మాట్లాడుతూ.. జిల్లాలో బీటెక్, ఎంటెక్, ఎంబీఏ,డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులతో హిందుస్థాన్ స్కాట్స్ లక్షల రూపా యలు వసూలు చేస్తూ ఆ తరువాత ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో వైజాగ్ నగరంలో నిరుద్యోగులను శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి ఒక్కో విద్యార్థు నుండి రెండు లక్షల నుండి మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి వెళ్లిపోయారన్నారు.. నష్టపోయిన బాధితులు సచివాలయం వెళ్లి ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌కి తెలియజేస్తే ప్రవీణ్ ప్రకాష్ హిందుస్థాన్ స్కాట్స్ ఒక ఫేక్ సంస్థ నిరుద్యోగులు ఎవరు కూడా మోసపోకుండా, పత్రిక ప్రకటనను కూడా ఇచ్చారు. శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి వారికి విద్యాసంస్థలలో పి టి పోస్ట్ ఇప్పిస్తామని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలియజేశారు ఇలాంటి ఫేక్ సంస్థలను పై విచారణ జరిపి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ నగర కార్యదర్శి ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర నాయకులు మంజు,ఆనంద్ హరికృష్ణ ,ఆనంద్, విశ్వనాథ్, రారాజు, పవన్ ,అశోక్ ,సోము మహేష్ ,ఈశ్వర్ పాల్గొన్నారు.

ఇసుక దోపిడిని అరికట్టండి..

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆందోళన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: సహజ వనరులను అడ్డంగా దోచుకుని, ప్రజలకు వారసత్వ సంపదను లేకుండా చేస్తున్న వైకాపా నాయకుల ఆగడాలను అడ్డుకోవాలని తెలుగుదేశం పార్టీ ఆందోళన చేపట్టింది. ఇసుక అక్రమ రవాణా చేపడుతున్న అక్రమార్కులకు చెక్ పెట్టాలని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం కంబదూరు మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. స్థానిక రెవెన్యూ, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌదరితో పాటు టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున,, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ,టిడిపి మండల కన్వీనర్ శివన్న, గొల్ల వెంకటేశులు, దండా వెంకటేశులు, ఎర్రిస్వామి,ఆర్‌జి.శివశంకర్, శ్రీరాములు , శ్రీనివాస్ రెడ్డి,శర్మాస్ వలి, ప్రభాకర్ , నాగరాజు, మల్లిపల్లి నారాయణ,, కొల్లాపురప్ప తదితరులు పాల్గొన్నారు. కంబదూరు మండలం చెన్నంపల్లి ,కర్తనపర్తి, నూతిమడుగు గ్రామాల్లో జేబీ వెంచర్స్ పేరుతో అనుమతులు లేకుండా ప్రొక్లైనర్లు పెట్టి ఇసుకను తోడేస్తున్నారని దీనికి పోలీసులు కూడా సహకారం అందిస్తున్నారని ఆరోపించారు రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

చేనేత మగ్గం పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: నిరుపేద ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 11 మంది చేనేత కార్మికులకు 45000 విలువచేసే చేనేత మగ్గం పరికరాలను మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ నిరుపేద చేనేత కార్మికులకు 90% కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో 10% లబ్ధిదారులు చెల్లించేలా చేనేత పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు,ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ ,చేనేత జౌళీ శాఖ ఏడి, చేనేత కార్మిక సంఘం నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చైర్మన్ పదవి ఇస్తానని మాటిచ్చిన ఎమ్మెల్యే...

విశాలాంధ్ర-గుంతకల్లు : గత కొన్ని నెలలుగా మున్సిపాల్ చైర్మన్ పదవి పై కాక రేపిన అనేక పుకార్లు గుంతకల్లు ఎమ్మెల్యే వైవిఆర్ ఇప్పుడు కుండ బద్దలు కొట్టి చిన్న బాబుకి తేల్చి చెప్పేశారు. సెప్టెంబర్ 10 వ తారీకు పదవి కాలం రెండున్నర సంవత్సరాలు పూర్తి కావడంతో గుంతకల్ ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారుడు గాది లింగేశ్వర చిన్నబాబు తో లోగుట్టుగా చర్చించుకుని చైర్మన్ పదవి ఇస్తానని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వచ్చింది. అయితే సెప్టెంబర్ 18 తారీఖున ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే గాదిలింగప్ప సతీమణి వెంకటలక్ష్మి సంసిద్ధం అవుతున్నట్లు సమాచారం... గుంతకల్లు నియోజకవర్గం ని ఎంతో అభివృద్ధి చేసి పేరు తెచ్చుకున్న గాదిలింగప్ప కుటుంబానికి పదవి కట్టబెట్టబోతున్నందున గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కి అభినందనలు తెలుపుతున్నారు. ఆ కుటుంబాన్ని గుర్తించి ఇస్తున్నందుకు చిన్నబాబు అభిమానులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆమిద్యాల పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం ఆమిద్యాల జిల్లా పరిషత్ హైస్కూల్ కు క్రీడా ప్రతిభ అవార్డు వచ్చినట్లు హెడ్మాస్టర్ జీవి నాగ మంజుల ఫిజికల్ డైరెక్టర్ ఈశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఫుట్బాల్,సెపక్ తక్ర,కోకో ఆటల నందు ఎక్కువ మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ఫుట్బాల్ పోటీలలో మొదటి స్థానము,సేపక్ తక్రా పోటీలో మొదటి స్థానము సాధించడం వల్ల మొత్తం 84 పాయింట్లు రావడంతో జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఐదు పాఠశాలలకు క్రీడా ప్రతిభా వార్డులు ప్రధానం చేస్తారన్నారు. ఐదు పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆమిద్యాలకు కూడా ఎంపికైందని ఈ క్రీడా ప్రతిభ అవార్డుతో పాటు స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు రావడం ఇది 7వసారి పాఠశాలకు ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది. గ్రామ ప్రజలు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు జిల్లాలో ఇలాంటి అవార్డు రావడానికి కృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు ఫిజికల్ డైరెక్టర్ ను అభినందించి క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని అవార్డు రావడానికి కృషి చేయాలని సూచించారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పరిపాలన చేస్తున్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని రాష్ట్రాన్ని రక్షించుకుందాం, దేశాన్నికాపాడుకుందాం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచేదిశగా 26 జిల్లాల్లో ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు సీపీఐ చేపట్టిన బస్సు యాత్రను అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి తాలూకా కార్యదర్శి మల్లికార్జున ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో యాత్రకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు,నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్,నియోజకవర్గ నాయకులు చెన్నా రాయుడు, సుల్తాన్,తలారి మల్లికార్జున, వన్నూరమ్మ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే

నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్రను సమన్వయంతో విజయవంతం చేద్దామని సిపిఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి సాకే నాగరాజు, రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం రాప్తాడులో విశాఖ నుండి తిరుపతి వరకు చేపట్టిన సిపిఐ బస్సు యాత్ర పోస్టర్లు విడుదల చేశారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా సెప్టెంబర్ 4 తేదీన సాయంత్రం నాలుగు గంటలకు అనంతపురంలో పెద్దఎత్తున బహిరంగసభ జరుగుతుందన్నారు. అదేవిధంగా రాప్తాడు సీపీఐ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ ఉంటుందని, ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై బస్సు యాత్రను జయప్రదం చేద్దామన్నారు. కార్యక్రమంలో రాప్తాడు మండల సహాయ కార్యదర్శి చలపతి, మహమ్మద్ రఫీ, సంజీవులు, పెద్దిరాజు, నారాయణస్వామి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బుక్కరాయసముద్ర: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి

అనే నినాదంతో సిపిఐ బస్సు యాత్ర అనంతపురం జిల్లాలో సెప్టెంబర్ 3, సెప్టెంబర్ 4 న సాయంత్రం అనంతపురం లో బహిరంగ సభ కి హాజరై విజయవంతం చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య అధ్యక్షుడు సి లింగమయ్య పేర్కొన్నారు. అనంతపురం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో చేతి వృత్తిదారుల సమాఖ్య సమావేశం వెనకచర్ల బాలయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా సి.లింగమయ్య మాట్లాడుతూ ప్రజా చేత్రంలో సీఎం జగన్ చేస్తున్న అన్యాయాలను సిపిఐ బస్సు యాత్ర ప్రజలను మేల్కొల్పుతూ.. ఎండ కొడుతుందని అన్నారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, పోలవరం ప్రాజెక్టు, అమరావతిలోనే రాజధాని నిర్మాణం చేపట్టాలని వెనకబడిన వర్గాలకు చేయూతనిచ్చి వారి యొక్క అభివృద్ధి కితోడ్పడాలని సిపిఐ బస్సు యాత్ర తలపెట్టినది అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన నాయకులు బంగారు భాష, సివి హరి కృష్ణ, నాగప్ప వెంకటనారాయణ, ప్రసాదు జయలక్ష్మి, సి ఆదినారాయణ ,రాజు హనుమంతు ,గోవిందరాజులు ఆదినారాయణ, సంజీవులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూర్: ఆత్మకూరు మండలం ముట్టాల పంచాయతీ పాపం

పల్లిగ్రామం లో సిపిఐకాలనీలో మంగళవారం శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత గోవిందు, ఈ సమావేశం ముఖ్య అతిథులు సిపిఐ,ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్ల పాల రామకృష్ణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి బందారు శివ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడు నియోజకవర్గం ఉప అధ్యక్షుడు బి,రామాంజనేయులు,హనుమన్న,నారాయణ,నారాయణమ్మ,గోపాల్ నాయక్, వెంకటేష్, శంకరయ్య, భాస్కర, నల్లమ్మ, మధు, కిష్ట నల్లప్ప, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి సిపిఐ ప్రచార బస్సు యాత్రను జయం ప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో సలకం చెరువు, కొరివిపల్లి ,ఉల్లికల్లు, ఉల్లికంటి పల్లె,గ్రామాలలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఓబిరెడ్డి, లక్ష్మి రంగయ్య, రవి, ఉల్లికల్లు మాజీ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సూర్యనారాయణ, బుజ్జి ,సునీత, రాము, నాగరాజు , రాజా రాముడు, నాగన్న, కుల్లాయప్ప, శివప్రసాద్, నాగరాజ్, పవన్ కుళాయి, రాధాకృష్ణ, ఆది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఆధార్ అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జాతీయ ఉపాధిహామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు సకాలం లో వేతనాల పడాలంటే ఆధార్ను వారి అకౌంట్కు అనుసంధానం చేయాలని రాయదుర్గం ఏపీడీ అసిస్టెంట్ దేవరాజు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెం ట్లు, ఫీల్డు అసిస్టెంట్లలతో సమావేశం నిర్వహించారు. బొమ్మనహాళ్ మండలంలో ఉపాధిహామీ పనులకు వెళుతున్న కూలీలకు ఆధార్ అనుసంధానం చేయించాలని సూచించారు. బొమ్మనహాళ్ మండలంలో 614 మంది ఆధార్ అనుసంధానం కాకుండా ఉన్నారని ఎక్కువగా బొమ్మనహాళ్, గోవిందవాడ గ్రామాలలో ఎక్కువగా ఉన్నారన్నారు. బొమ్మ సహష్ మండలంలో ఏకంజి, లిం గదహన్ ఉంతకల్లు, శ్రీదరముట,దరాహెరాన్పూరు,టరవల్లి గ్రామాలలో ఇంకుడుగుంతలు తీయిం చాలని వెడల్పు 5-5 మీటర్లు లోతు 3 మీటర్లు తీయించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ ఏపీఓ రాజేషకుమార్, టీఏలు రమేష్ బ్రహ్మయ్య, నాగరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో 4 వరకు ఆందోళనలు

విశాలాంధ్ర-రాప్తాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారం, విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు,మండల కార్యదర్శి పోతులయ్య హెచ్చరించారు. నేటి నుండి సెప్టెంబరు 4వ తేదీ వరకు నిర్వహించనున్న ఆందోళనలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. సెప్టెంబర్ 1న సచివాలయాల్లో అర్జీలు ఇవ్వడం, సెప్టెంబర్ 4న ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వద్ద ధర్నాలు చేస్తామన్నారు. పెరిగిన ధరలు తగ్గించడం, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, విద్యుత్ కరెంటు చార్జీలు తగ్గించడం వంటి డిమాండ్లపై పోరాడతామన్నారు. రాప్తాడు సిఐటీయు హమాలీలు, అంబేద్కర్ యూనియన్ నాయకులు బి.లక్ష్మన్న ఎస్.సుబ్బారావు, పి.వన్నూరుస్వామి, ఎస్. మల్లేష్, వి.నగేష్, బి.మధు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇసుక... దోపిడీగా మారింది

విశాలాంధ్ర-గుంతకల్లు : అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఇసుక సత్యాగ్రహం కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ తెదేపా నాయకులతో కలిసి నిన్నటి గుంతకల్లు మార్కెట్ యార్డ్ నందు నిల్వ ఉంచిన ఇసుక రీచ్ ను సందర్శించిన ఫొటోస్ ఆధారాలతో గుంతకల్లు ఎమ్మార్వో సుబ్బలక్ష్మి కి, రెండవ పట్టణం పోలీస్ శాఖ ఎస్ ఐ నరేంద్ర లకీ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. తేదేపా అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఉచితంగా అందించేవారు, జగన్ రెడ్డి అధికారంలోకి చేపట్టగానే వైసీపీ ఎమ్మెల్యేలు తోచినంత ఇసుక తవ్వుకుంటూ పర్యావరణానికి హాని కలిగిస్తూన్నారని వీటి వలన భూగర్భ జలాల అడుగంటి పామిడి, గుత్తి,గుంతకల్లు రైతులకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందుక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు న్యాయవాది కృష్ణారెడ్డి ,గుమ్మనూరు వెంకటేష్ ,తలారి మస్తానప్ప ,న్యాయవాది ప్రతాప్ నాయుడు,వాల్మీకి రాము,కేశప్ప,రంజాన్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పల్లె ఉమా వర్ధంతి

విశాలాంధ్ర - జేఎన్టీయూ : పేద విద్యార్థుల పెన్నిది, సామాజిక, రాజకీయ, సేవ స్ఫూర్తి ప్రదాత అమృత మూర్తి పల్లె ఉమా 5వ వర్ధంతిని పురస్కరించుకొని పల్లె వ్యవసాయ క్షేత్రంలో బుధవారం పల్లె ఉమా ఘాట్ వద్ద బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, టిడిపి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె, కిషోర్, పల్లె సింధూర రెడ్డి, మనవడు వియన్, మనవరాలు వన్య, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించనున్నారు. అనంతరం పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేయనున్నారు. పల్లె రఘునాథ్ రెడ్డి, కళాశాల చైర్మన్ పల్లె కిషోర్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు,నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి వచ్చి నివాళులు అర్పించి ,సంతర్పణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

తెలుగు భాష పై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని పప్పూరు రోడ్ లో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో మంగళవారము జనసేన పార్టీ నియోజక వర్గం కదిరి శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు తెలుగు భాష పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని మహాకవులు చెప్పారన్నారు. తెలుగు భాషకు గిడుగు వెంకట రామమూర్తి వన్నెతెచ్చాడన్నారు. ప్రస్తుత సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి ఒక్క సబ్జెక్టును తెలుగులో ప్రవేశపెట్టారు. దీంతో చాలామంది విద్యార్థులు తెలుగు భాష పై పట్టు కోల్పోతున్నారు. తెలుగు వాడిగా పుట్టి తెలుగు రాయడం, చదవడం రాకపోతే తెలుగువాడిగా పుట్టినా వ్యర్థం అన్నారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి తన కర్తవ్యంగా భావించి తెలుగు భాషను రాయడం, చదవడం నేర్చుకుంటూ ప్రతిరోజు తెలుగు పేపర్ చదవాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమానాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు అండగా దండు శ్రీనివాసులు

విశాలాంధ్ర - శింగనమల : నిరుపేద కుటుంబాలు వివాహాలు చేయలేని స్థితిలో పేద కుటుంబాలకు అండగా నేనున్నా తోడుగా అంటూ శింగనమల మండలం సి.బండమీదపల్లి గ్రామనివాసి పల్లపు అలివేలమ్మ, వల్లపుసన్నప్పయ్య కుమారుడు ఆది వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు.ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం. వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, వాణిజ్య విభాగం కార్యదర్శి దేరంగుల శంకరయ్య, సోము, నాయకులు, పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించాలి

● జిల్లా కలెక్టర్ యం.గౌతమి

విశాలాంధ్ర-అంతపురం వైద్యం: క్రీడల్లో ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ యం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కుషాల్ జైన్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనలో ప్రతిభ ఉంటే ప్రోత్సాహం అనేది మనల్ని వెతుక్కుంటూ వస్తుందని, ఖచ్చితంగా మనం విజయం సాధించవచ్చన్నారు. క్రీడాకారుల్లో పోరాటపటిమ ఎక్కువగా ఉంటుందని, చిన్నారులను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఒక్క పిల్లలు వాళ్లకి ఆసక్తి ఉన్న క్రీడని ఎంచుకొని అందులో పాల్గొనాలని, తమతోటి విద్యార్థులకు కూడా ఆసక్తి ఉన్న క్రీడల్లో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరప్రసాద్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆడుకుందాం ఆంధ్ర..

విశాలాంధ్ర-కణేకల్లు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆడుకుందాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ఎంపీడీవో, ఎంఈఓ 1,2 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల హెడ్మాస్టర్లకి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్లకి , కేజీబీవీ ఎస్ఓ , పిడి లకి పిఈటి లకి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సచివాలయ పరిధిలో ఈ క్రింది 5 ఆటలు క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ ,షటిల్ బ్యాట్మింటన్ విలేజ్ స్థాయిలో అనగా సచివాలయ పరిధిలో 15 నుంచి 30 సంవత్సరాల వయసు గల బాలబాలికలకు పోటీలను నిర్వహించి ఆ పోటీలలో గెలుపొందిన ప్రతి ఈవెంట్ కి ఒక జట్టును మండల స్థాయికి పంపవలసినదగా తెలియజేశారు. ఈ సమావేశంలో మండల ఎంపీడీవో శ్రీనివాసులు , ఎంఈఓ 1,2 భవాని శంకర్, లక్ష్మన్న ,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమణ , మండలస్థాయి హెచ్ఎంలు, పీఈటీలు, పీడీలు ,సి ఆర్ పి లు రాజేష్ , లక్ష్మి కాంతులు, అధికారులు, పాల్గొన్నారు.

సూపర్వైజర్ స్టాఫ్ నర్స్ కి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - శెట్టూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సూపర్వైజర్ సుమతి, స్టాఫ్ నర్స్ భవాని బదిలీ కావడంతో ఘన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సాయి తరుణ్ హాజరయ్యారు. దాదాపు 3 సంవత్సరాల నుంచి పనిచేస్తూ బదిలీపై వెళ్లి వైద్య సిబ్బందికి మంగళవారం ఘనంగా సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సరోజమ్మ, వరలక్ష్మి, అనురాధ, త్రివేణి, స్నేహ, జాన్సన్ బాబు, మంజు, శిరీష, శాంతమ్మ మాధవి, చిట్టెమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, ఆగస్టు 2023

రైతులు కంటతడి.. ఆకాశం వైపు రైతు చూపు...

▶నేలమట్టమైన పంటలు..
▶అరకొర విద్యుత్ సరఫరా..

విశాలాంధ్ర-చిలమత్తూరు: ఆకాశం వైపు రైతులు ఎదురు చూస్తున్నారు వర్షాలు కురవకపోవడంతో రైతానులు కంటి తడి పెడుతున్నారు. పంటలు సాగు చేసి రెండు నెలలు అవుతున్న కనీసం వర్షం కురువకపోవడంతో పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి .రైతన్నలు కన్నీరు మునిరవు తున్నారు.పంటలుచూస్తే పూర్తిగా ఎండిపోవడంతో రైతన్నలు అప్పల బాధలో కూరుకుపోయారు. రైతుకు ఎకరా పంట సాగ చేయాలంటే కనీసం 20 నుంచి 50 వేల దాకా ఖర్చు వస్తుంది. ఆ ఖర్చుని తీసుకుని పరిస్థితి లేదని రైతన్నలు తిరుగుతున్నారు. ఒకపక్క ప్రభుత్వం విద్యుత్ సరఫరా లో అరకొర సరఫరా చేస్తూ రైతులకు ఇబ్బంది చేస్తుంటే ఒకపక్క వరుణదేవుడు కురకపోవడం చాలా బాధాకరంగా ఉందని అన్నదాతలు కన్నీరుతో నిమగ్నమయ్యారు. దేవుడా... ఎప్పుడు వర్షం వస్తుందో మా పంటలు ఎప్పుడు పండుతా యో అని రైతుల ఎదురు చూస్తుంటే రైతులకు వరణ దేవుడు శాపంగా మారాడు.ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు ఆత్మహత్య శరణమని రైతుల ఆవేద వ్యక్తం చదువుతున్నారు. ఎక్కడెక్కడ వర్షం కోసం రైతన్నలు గ్రామస్తులు దేవాలయా ల్లో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం రైతులకు ఎరువులు గాని,విత్తనాలుగాని సరఫరా చేయడం లో పూర్తిగా విఫలమైందని సిపిఐ నాయకులు అన్నారు. ప్రభుత్వం ఇప్పుడైనా కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని, ఇన్పుట్ సబ్సిడీ, వాతావరణ బీమా వెంటనే అమలు చేయాలని సిపిఐ నాయకులు కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున వేసే కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు.

ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలి

బిల్లుల కోసం కూలీలు ఎదురుచూపులు.....

విశాలాంధ్ర - ఎన్పీకుంట : ఉపాధి హామీ పథకం కింద పనులు చేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు ఎదురుచూస్తు న్నారని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. వేలాది కుటుంబాలు పనులను నమ్ముకుని గ్రామాల్లోనే నివాసం ఉంటున్నారని వారికి బిల్లులు అందకపోతే కుటుంబ జీవన పరిస్థితులు గడ్డుగా మారే అవకాశం ఉందని సిపిఐ మండల కార్యదర్శి వంకమద్ది జి.రమణ, సిపిఐ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని 14 పంచాయతీలలో వందలాది మంది కూలీలు పనులు చేసి వారాలు నెలలు గడుస్తున్నా బిల్లులు అందకపోవడంతో కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సిపిఐ నాయకులు తెలిపారు. మంగళవారం మండలములో ఎండుతున్న వేరుశనగ పంటలను సిపిఐ మండల నాయకులు పంట పొలాలను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగుచేసిన ప్రతి రైతుకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.40వేలు పంట నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని మండల సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పంటలు సాగు చేసే సమయంలో అప్పులు చేసి ప్రతిసారి పంట సాగు చేస్తున్నా నష్టాన్ని చవి చూడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు చేసిన ప్రతి రైతుకు నష్టపరిహారంను ప్రభుత్వం వెంటనే చెల్లిస్తే రైతుల ఆత్మహత్యలను తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలను ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటేనే రైతులు ఆత్మహత్య జోలికి వెళ్లకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని ఉపాధి హామీ కూలీలకు బిల్లుల చెల్లింపు తో పాటు కొంత సాగు చేసి తీవ్రంగా నష్టాన్ని చెవి చూసిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. రైతులను ప్రభుత్వం ఆదుకోని పక్షంలో రైతుల పక్షాన సిపిఐ నాయకులు పోరాటాలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా సిద్ధంగా ఉన్నట్లు మండల సిపిఐ నాయకులు వంకమద్ది జి రమణ, సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మహిళా కార్యకర్త షేక్ బిబి తోపాటు పలువురు పేర్కొన్నారు.

నేడు, రేపు డాక్యుమెంట్ రైటర్లు పెన్డౌన్

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న డాక్యుమెంట్ రూపకల్పన విధానాన్ని ఆన్లైన్ లోకి తీసుకొస్తున్నందుకు నిరసనగా నేడు రేపు డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక సబ్ రిజిస్టర్ శీనా నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్డు 2.0 ద్వారా దస్తావేజులేఖర్లు ఉనికే ప్రమాదమని ఆన్లైన్ ద్వారా క్రయవిక్రయాల్లో అనేక లోపాలు జరిగే అవకాశం ఉందని దీని ద్వారా అనేక మంది నష్టపోతారని తెలిపారు. కొత్త కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి డాక్యుమెంట్ రైటర్ల కడుపు కొట్టాలని ప్రభుత్వం చూస్తోందని ఈ విధానాన్ని వెంటనే మానుకోవాలని తెలిపారు. అందుకు నిరసనగా నేడు రేపు పెన్ డౌన్ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు రామమూర్తి, సత్యనారాయణ, కుమార్ బాబు, మహేష్, గురుమూర్తి , ఇబ్రహీం , రామకృష్ణ , కిరణ్ పాల్గొన్నారు.

5వ సెమిస్టర్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ధర్మవరం : శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రకటించిన 5వ సెమిస్టర్ బీకాం, బిబియే ఫలితాలలో స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు అసమాన ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నాడు కళాశాలలో విద్యార్థులకు స్వీట్లు పంచి ఆయన అభినందించారు. తమ విద్యార్థులు భార్గవి 84 శాతము, చంద్రకళ 83 శాతము, మెహబూబా 82 శాతము, హారిక 80 శాతము, నంద కుమార్ 80 శాతము, యమున 79 శాతము, చరణ్ సాయి 78 శాతము సాధించారని తెలిపారు.కళాశాల ఉత్తీర్ణత శాతం 83 శాతముగా నమోదైనదని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తొలిసారిగా ప్రవేశపెట్టిన డిగ్రీ ఇంటర్న్షిప్ ఫలితాల నందు తమ విద్యార్థులు 85 శాతము కి పైన 30 మందికి పైగా విద్యార్థులు సాధించారని తెలిపారు.ఇంతటి మహత్తర విజయాన్ని అందించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అధ్యాపకబృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో కరిముల్లా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : ఎనిమిదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 2023లో నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని డీఈవో మీనాక్షి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎయిట్ టెట్ మున్సిపల్ పాఠశాల ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులు కుటుంబ ఆదాయం మూడున్నర లక్ష లోపల ఉన్న విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ ఈ కాలర్ షిప్ కు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులు అన్నారు. ఈ దరఖాస్తులు ఆన్లైన్ లో సెప్టెంబర్ 15 లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, జనరల్ బిసి విద్యార్థులు 100 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 50 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. ఈ పరీక్ష డిసెంబర్ మూడవ తేదీ అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో పూర్తి దరఖాస్తు చేసిన ధ్రువపత్రములను డీఈవో కార్యాలయంలో సెప్టెంబర్ 19వ తేదీ లోపల అందజేయాలన్నారు.

ఫుట్ బాల్ జిల్లా జట్టుకు శిల్పా ఎంపిక..

విశాలాంధ్ర-బత్తలపల్లి:స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శిల్పా బాలికల ఫుట్ బాల్ క్రీడా జిల్లా జట్టుకు ఎంపికైనట్లు శిక్షకుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఉమ్మడి అనంత జిల్లా జట్టు తరఫున అనేక పోటీలలో పాల్గొని తన ప్రతిభను చాటుకొని తన జట్టు విజయానికి కృషి చేసిందన్నారు. ప్రస్తుతం జిల్లా బాలికల జట్టులో చోటు దక్కడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సెప్టెంబర్ 3,4 తేదీలలో అనంతపురంలోని ఆర్డీటి క్రీడా మైదానంలో నిర్వహించే రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటుందన్నారు. సిబ్బంది శిల్పాను అభినందించారు.

జిల్లా క్రికెట్ పోటీల్లో వశిష్ట విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు: గత నెల 20 తేదీన పామిడిలో జరిగిన క్రికెట్ తో పాటు వాలీబాల్ జిల్లా స్థాయి పోటీల్లో స్థానిక వశిష్ట పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పిఈటి రాంబాబు తెలిపారు. వివిధ పోటీల్లో విద్యార్థులు సాధించిన గెలుపును పురస్కరించుకొని మంగళవారం స్థానిక వశిష్ట పాఠశాలలో బహుమతుల ప్రధానోత్సవం,ప్రశంస సమావేశం నిర్వహించారు. వశిష్ట పాఠశాల చైర్మన్ పిట్టా శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ గోపి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించి ప్రశంసించారు.విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని వాటిపట్ల మక్కువ చూపి సొంత గ్రామం తో పాటు వారు చదివే పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. మా పాఠశాలలో చదివే విద్యార్థులకు క్రీడల్లో రాణించాలని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ ఉంటామని అందుకు తగ్గట్టు విద్యార్థులు వాటిపట్ల శ్రద్ధ చూపిస్తే వారికి అవసరమైన క్రీడా సామాగ్రి అందుబాటులో ఉంచుతామన్నారు. అంతేగాక ఏ క్రీడల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాద్రి, మోహన్ రెడ్డి,షరీఫ్, అస్వత్ రెడ్డి,మూర్తి, నర్సింహులు,మారుతీ దేవి, రుక్సానా,నాగ లత తదితరులు పాల్గొన్నారు.

ఎస్డిఆర్ఆర్ కలశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఎస్.డి.ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ లో 50 మంది విద్యార్థులకుగాను 40 మంది పాస్ అయ్యారని, ఎస్కేయు రెగ్యులర్ సెమిస్టర్లో ప్రతిభ కనపరిచరు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ 90% ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. ఇందులో యశస్విని (9.0),భవాని(8.5), ప్రకాష్8.0 ఇలానే అందరి విద్యార్థులు ప్రతిభ చూపించారు. తెలుగు భాష దినోత్సవ వేడుకలను విద్యార్థినీ విద్యార్థుల తో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రకాష్ రెడ్డి,ఇంటర్ ప్రిన్సిపల్ మల్లికార్జున రెడ్డి,సురేష్ అధ్యాపకులు అభినందనలు తెలియ చేశారు తదితరులు పాల్గొన్నారు.

6వ సెమిస్టర్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రకటించిన 6వ సెమిస్టర్ బీకాం ఫలితాలలో స్థానిక శ్రీ సత్య కృప ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారని కళాశాల కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు కళాశాలలో విద్యార్థినిలుకు స్వీట్లు పంచి ఆయన అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ విద్యార్థినిలు డి. లక్ష్మీదేవి 86 శాతము, బి .పూజిత85 శాతము, డి .స్నేహ 85 శాతము, పి .లక్ష్మి 85 శాతము, వి .హేమ పుష్ప84 శాతము, టి. వందన 83 శాతము, యం.. ధనలక్ష్మి 82 శాతము, జి.. శ్రావణి 81 శాతము, అర్. రమ్యశ్రీ 81 శాతము, ఎస్.. యస్మిన్ 81 శాతము, యు .గాయత్రి 81 శాతము, బి బి ఏ. ఆరవ సెమిస్టర్ ఫలితాలలో డి .తరుణి సాయి 82 శాతము, బి. లక్ష్మి చిన్మయి 80 శాతము, టీఎం.మౌనిక 80 శాతము, యం .ప్రశాంతి 77 శాతము, ఏ .భావన 77 శాతముతో టౌన్ ఫస్ట్ సాధించింది అని తెలిపారు. కళాశాల ఉత్తీర్ణత శాతం 90 శాతముగా నమోదైనదని తెలిపారు. ఇంతటి మహత్తర విజయాన్ని అందించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అధ్యాపకబృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల, ఏవో రంగారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై టీడీపీ నిరసన...

విశాలాంధ్ర - హిందూపురం : శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేత్కర్ సర్కిల్ నందు, అక్రమ ఇసుక రవాణాపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇసుక దందా ఆపాలని, సామాన్యులకు ఇసుక అందుబాటులోకి తేవాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇసుక మాఫియా పెట్రేగిపోయిందని అక్రమ ఇసుక ద్వారా వైసిపి నాయకులు లక్షలు దాటి కోట్లు దండుకుంటున్నారని, సామాన్యులకు మాత్రం ఇసుక బంగారంగా మారిపోయిందన్నరు. మొదట జగన్మోహన్ రెడ్డి జెపి వెంచర్స్ కు ఇసుక రవాణా అప్పగించగా, తర్వాత తన బినామీ కంపెనీలు అయిన బ్రాక్టాన్, ఇన్ఫ్రో, కే కే ఆర్ ఇన్ఫ్రో కంపెనీలకు అప్పగించిన తర్వాత ఇసుక ఏదేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతూ ఉందని, ఒక్క ఇసుక రిచ్ కు ఒక్కో ధర నిర్ణయించి, సామాన్లకు ఇసుకను అందుబాటులోకి లేకుండా చేశారన్నారు. మే నెలలో కాంట్రాక్ట్ ముగిసిననూ, ప్రస్తుతము కూడా ఇసుక రవాణా జరుగుతుందని, ఎంత అక్రమార్జన జరుగుతోందో తెలుస్తుందన్నారు. ఇసుక దందా ఇప్పటికైనా ఆపకపోతే విడతల వారీగా ఉద్యమిస్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు . తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన నిర్వహించి, అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర రావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పరిశ్రమలస్థాపనకు ప్రోత్సాహం...జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి: అర్హులందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియో గం చేసుకోవాలని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను రుణ సహాయాన్ని అందించి అన్ని విధాలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ డి ఐ ఈ పి సి) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కేటాయించిన ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేతివృత్తుల వారి సాంప్రదాయ హస్తకళల నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వీలుగా అలాగే ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులను ఆదుకోవడానికి అమలు చేస్తున్న పథకమే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకమని అన్నారు. 18 సంవత్సరాలు వయస్సు దాటి చేతి వృత్తి నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న వారందరికీ ఈ పథకము వర్తిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎల్డియం రమణ కుమార్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ఎం బాషా, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ, ఏపీఎస్ ఎఫ్ సి అధికారి వెంకట్ మహేష్ , పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, ఐపీఓలు నాగార్జున, రామాంజనేయరెడ్డి పలువురు మున్సిపల్ కమిషనర్లు, డిక్కీ సభ్యులు కెవి రమణ, సిక్కి సభ్యులు సత్య చక్రవర్తి పాల్గొన్నారు.

ఆర్బికే లో అందుబాటులో రాగులు...

విశాలాంధ్ర - అగళి : వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా మండలంలోని రైతులు వర్షము కురిచిన వెంటనే రాగులను సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. రాగులను ప్రతి రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. సబ్సిడీ పోను నాలుగు కేజీల ప్యాకెట్లు 140 రూపాయలకే ప్రభుత్వం నుండి ఆర్బికే ద్వారా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వము రాగులకు మద్దతు ధరను ప్రకటించి రైతుల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి పంటలు సాగు చేయని రైతులు బీడు భూములుగా వదిలేయకుండా రాగి పంటను సాగు చేయాలని ఆయన కోరారు.

సంఘీబావ పాదయాత్ర జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-కదిరి: నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజుల సందర్భంగా జరిగే సంఘీ బావ యాత్రను జయప్రదం చెయ్యాలని టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు సల్మాన్ ఖాన్ తెలిపారు. టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, ఎం జీ రోడ్డు,శివాలయం వీధి, సింహకోట, హిందూపురం క్రాస్, రాయలసీమ సర్కిల్, టవర్ క్లాక్ ,మీదుగా కాలేజ్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సంఘీభావ పాదయాత్ర ముగుస్తుందనన్నారు. టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొని ఈ పాదయాత్రని జయప్రదం చెయ్యాలని కోరారు. చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో తాలూకా ప్రధాన కార్యదర్శి లోకేష్ రాయల్, సాయికుమార్,అనిల్ పాల్గొన్నారు.

వ్యవహారిక భాషకు గిడుగు రామ్మూర్తి నాంది

విశాలాంధ్ర-ధర్మవరం: వ్యవహారిక భాషకు గిడుగు రామ్మూర్తి నాంది అయ్యారని,ఇతని ఉద్యమం వల్లే విద్య సరళీకృతమైన ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చిందని కళా జ్యోతి సంస్థ అధ్యక్షులు,సభాధ్యక్షులు కుంటమల నారాయణ, ముఖ్య అతిథి, ప్రధాన వక్త విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు, అనంతపురం- తెలుగు భాషా సంరక్షణ సమితి అధ్యక్షులు బి.నారాయణ, కళాజ్యోతి కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాజ్యోతి ప్రాంగణమునందు మంగళవారం సాయంత్రం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను కళాజ్యోతి కమిటీ వారు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, కవులు, రచయితలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు కళాజ్యోతిలో నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలుపుతూ, కళాజ్యోతి కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళా జ్యోతి డైరెక్టర్లు జగ్గా వేణుగోపాల్, మధుసూదన్, పల్లెం వేణుగోపాల్, సింగనమల రామకృష్ణ,రాంప్రసాద్, పెద్దారెడ్డి తోపాటు అధిక సంఖ్యలో తెలుగు భాషా ప్రేమికులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తెలుగు భాష పండితులు, పదవీ విరమణ పొందిన తెలుగు భాషా పండితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇసుక దోపిడీ... రైతులకు అన్యాయం..

విశాలాంధ్ర-పరిగి: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెన్నా, జయమంగళీ నదులలో భూగర్భ జలాలు నిలువకు కోట్ల రూపాయలతో సర్ఫేస్ డ్యాములు నిర్మించి రైతులను ఆదుకుంటే, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నదుల్లో ఇసుకను దోపిడీ చేసి రైతులకు అన్యాయం చేసిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికే.పార్థసారథి ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. మంగళవారం నాడు పరిగి మండలం సుబ్రమణ్య స్వామి ఆలయం సమీపంలో జయ మంగలి నదీ తీరంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక దిబ్బలను మంగళవారం పరిశీలించారు. సెల్ఫీ ఫోటోలు ద్వారా ప్రభుత్వ దోపిడీని ప్రజలకు వివరించారు. అధికార పార్టీ వారు ఇసుక దోచేయడం వలన నదులు ఎండిపోయి రైతులు తీవ్రంగా దెబ్బ తినే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని ఆయన విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం మైనింగ్ మాఫియాగా తయారైందని రాష్ట్రంలో భూగర్భ గనులు తో పాటు మట్టి,ఇసుక ను కూడా దోపిడీ చేస్తుందని ఇంతకన్నా సిగ్గుమాలిన ప్రభుత్వం ఉందా అని ఎద్దేవా చేశారు. అనంతరం ఇసుక తరపు తరలింపును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పరిగి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ హయాంలోనే... అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతోందని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు, మంగళవారం గోరంట్ల మండలంలోని రెడ్డిచెరువు పల్లి పంచాయతీ లో గల తమ్మి నాయన పల్లి, కాలేకుంట్లపల్లి, గుత్తి వారి పల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ ప్రమీల , జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సీనియర్ నాయకులు పద్మనాభరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ నాగే నాయక్, ఆంజనేయులు, మంజునాథ్ రెడ్డి, గంగాధర్, సంపత్ కుమార్, అతావుల్లా, సుబ్బారెడ్డి, ఎంపీటీసి లక్ష్మీ నారాయణ రెడ్డి, సర్పంచ్ నర్సిరెడ్డి, వాసుదేవ నాయక్ తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.

మాతృభాషను మించిన భాష లేదు..

విశాలాంధ్ర - ధర్మవరం : మనసులోని భావాలను వ్యక్తీకరించడంలో, మాతృభాషను మించిన భాష లేదు అని, మన తెలుగు భాషను బతికించి, ఆ భాషను గౌరవించడం మన బాధ్యత అని తెలుగు పండిట్ లు ఆదినారాయణ, విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని కొత్తపేటలో గల పురపాలక సంఘ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం హెచ్ఎం. మేరీ వర కుమారి, ఇంచార్జ్ హెచ్ఎం. శారదమ్మ ల ఆధ్వర్యంలో విద్యార్థినిలు ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత హెచ్ఎంలతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థినిలు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు రమేష్, నాగిరెడ్డి ప్రారంభించారు. అనంతరం తెలుగు పండితులు ఆదినారాయణ, విజయలక్ష్మిలు మాట్లాడుతూ"ఏ దేశమేగినా-ఎందు కూడా కాలిడినా-పొగడరామీ తల్లి భూమి భారతి నీ, నిలుపరా నీ జాతి నిండు గౌరవమును" అని తెలిపారు. ఆనాటి సాంప్రదాయక పండితులతో యుద్ధం చేసి ఆధునిక ప్రమాణ భాషను ప్రతిష్టించడానికి మార్గదర్శకుడు అయినవారు గిడుగు రామ్మూర్తి అని తెలిపారు. గిడుగు రామ్మూర్తి విద్యావేత్త, చరిత్రకారుడు, భాష పట్ల ఆయనకున్న మక్కువ భాషా తత్వాన్ని అర్థం చేసుకునేలా చేసిందన్నారు. గిరిజన సమాజమైన సవరలకు కూడా భాష యొక్క పరిధిని విస్తరించడానికి, అతను అంకితభావంతో పని చేశాడని తెలిపారు. భాష రంగంలో విప్లవం తీసుకొని రావడానికి గిడుగు రామ్మూర్తి అంచలంచలమైన స్ఫూర్తి అని తెలిపారు. అక్షరాస్యత పెరగడం, తెలుగు అధికార భాషగా పరిపాలన బాసక కీర్తికెక్కిందని, దీనికి అంతటికి గిడుగు పిడుగు మూల కారకుడని తెలిపారు. అనంతరం విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లావణ్య, పార్థసారథి, లెక్కల రమేష్ రాము లక్ష్మీదేవి, లలితా దేవి, నాగేంద్రమ్మ, అశ్విని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ పవిత్రతను కాపాడాలి

విశాలాంధ్ర-ధర్మవరం: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో అన్యమతస్తులను,నిందితులను నియమించడాన్ని నిరసిస్తూ మంగళవారం ధర్మవరం బిజెపి నాయకులు దుర్గమ్మ దేవాలయం దగ్గర సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే.ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షులు జింకా.చంద్రశేఖర్ మాట్లాడుతూ... వైసిపీ ప్రభుత్వం నియమించిన టీ టి డి పాలక మండలిలో అన్యమతస్తులకు,అవినీతి పరులకు,మద్యం కేసులో నిందితులకు పాలకమండలి లో చోటు కల్పించాడాన్ని బీజేపి పూర్తిగా వ్యతిరేకిస్తోంది అన్నారు. ప్రపంచంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది అన్నారు. టీ.టీ.డి. అంటే రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది అన్నారు.చైర్మన్ మరియు బోర్డ్ కమిటీ మెంబర్లను ఎలాంటి మచ్చలేని,ఆధ్యాత్మిక చింతన కలిగిన వ్యక్తులను,హిందువులనే చైర్మన్గా నియమించాలని కోరారు. హిందువుల మనోభావాలను దెబ్బ తినకుండా కాపాడాలని,అలిపిరి పాదయాత్రలో భక్తులకు పూర్తిగా రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు.రాష్ట్రంలోని దేవాలయాలలో విగ్రహాల ధ్వంసం, బలవంతపు మతమార్పిడులను అరికట్టాలని కోరారు. బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ గవర్నర్ దృష్టి కి తీసుకెళ్లడం జరుగుతుంది అన్నారు.కార్యక్రమం లో అసెంబ్లీ కో కన్వీనర్ చట్టా నారాయణస్వామి, శంకర చంద్రశేఖర్,జల్లా కార్తిక్,సాకే నరసింహులు,గూడూరు నారాయణస్వామి,పూజారి. మల్లికార్జున,గట్టు నాగరాజు తదితర పాల్గొన్నారు.

ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ డైరెక్టర్ బి.ఆనంద్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని, స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నామని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. త్రివేణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ గురించి ప్రపంచంలో అత్యంత క్రీడాకారుల్లో పేర్కొనదగిన ప్రముఖ క్రీడాకారుడని తెలిపారు. జాతీయ,యూనివర్సిటీకి స్థాయికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను వారు అబినందించారు. తదుపరి వారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ బి.ఆనంద్, డా.యస్ షమీవుల్లా, ఏ.కిరణ్ కుమార్, డా.బి గోపాల్ నాయక్,యస్. పావని, యం పుష్పవతి,జి.గౌతమి,బి.స్వామి తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు పాఠశాలలు పలు కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు లో గల విశ్వ భారతి హై స్కూల్, శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఎందు ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ రిజ్వాన్ భాషా ఆధ్వర్యంలో, తదుపరి శ్రీ సత్య కృప ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి ప్రిన్సిపాల్ మల్లికార్జున ఏవో రంగారెడ్డి ఆధ్వర్యంలో, పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ పాఠశాలలో కర్రీస్పాండెంట్ నిర్మల జయ చంద్రారెడ్డి, డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది శివమ్మ, రమణ నాయక్ ల ఆధ్వర్యంలో, పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాయిస్ ప్రిన్సిపాల్ త్రివేణి, అధ్యాపకులు, ఆధ్వర్యంలో, స్థానిక సూర్య ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథి జే వి వి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆదిశేషు, కర్రీస్పాండెంట్ నరేంద్రబాబు, పోతులయ్య ఆధ్వర్యంలో, స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రశాంతి, తెలుగు అధ్యాపకులు మల్లికార్జున, వరప్రసాదుల ఆధ్వర్యంలో, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను వారు కొనియాడుతూ వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు,ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కళాశాల, పాఠశాల, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.